Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143




Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 264 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :264 | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## అలాంటి ట్రాప్‌లో పడొద్దు

- ఇరాన్‌లో జాబ్ ఆఫర్లపై కేంద్రం వార్నింగ్
- భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.
- ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం
- పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి
- ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు.

## చెత్త రాజకీయాలనూ

# క్లీన్ చేస్తాం

- కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు
- ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ
- మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మాచర్ల**

చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర%-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టాం. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తాం. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో - మిగతా3లో



## ప్రజారోగ్యానికి ఏటా

# రూ. 25 వేల కోట్లు ఖర్చు

- సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తగ్గాయి
- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, నూజివీడు**

ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణ ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా విద్యార్థులచే - మిగతా3లో



## ఉగ్రవాద కుట్ర భగ్నం

- జమ్ముకశ్మీర్‌లో చైనా గ్రెనేడ్లు స్వాధీనం..
- పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం
- 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం
- సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం

## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

- హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు
- 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది
- ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు
- మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి
- విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది
- కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని
- కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది.



## రైతులకు ఇబ్బందులు రానీయం

- ఉల్లి రైతులను ఆదుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు - మిగతా3లో



## మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

- ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా
- విజయ్ సంచలన వ్యాఖ్యలు
- ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు
- "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు
- వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే..
- తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు.
- "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం

## ఏపీ పర్యాటక రంగంలో

# పెట్టుబడులకు ఆహ్వానం

- నవంబర్ 14, 15 తేదీల్లో వైజాగ్‌లో సిఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి
- మంత్రి కందుల దుర్గేష్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, బెంగళూరు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హోటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగుళూరులోని హోటల్ కాన్రాడ్ లో సెప్టెంబర్ 18%-%20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, నోడల్ ఆఫీసర్ (పెట్టుబడులు) సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన - మిగతా3లో

## అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

- వీసా ఫీజుపై అమితాబ్ కాంత్
- "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది.
- భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది
- అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది"



## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక



# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష అని ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 102 ఈ. రామిరెడ్డిగారిపల్లె గ్రామంలో నిర్వహించిన "స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్" వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించారు.ఈ శిబిరంలో వైద్య అధికారి మాట్లాడుతూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యవంతులుగా ఉంటే ఆ కుటుంబం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఈ వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నదన్నారు. గర్భవతులకు, బాలింతలకు ప్రత్యేక ఆరోగ్య అవసరాలు ఉంటాయని, తరచుగా వారికి వైద్య పరీక్షలు అవసరమని అలాగే వారి కుటుంబ సభ్యుల సహకారం అవసరమన్నారు. అందరికీ రక్తపోటు, మధుమేహము, హిమోగ్లోబిన్, క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు వాటి గురించి అవగాహన కల్పించామన్నారు. శిశువులకు వ్యాక్సిన్లు వేశామని, పోషకాహా రం, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి, యుక్త వయస్సు బాలికలకు వారిలో కలిగే శారీరక, మానసిక మార్పులు, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శానిటరీ న్యాప్కిన్స్ వినియోగం గురించి ఆరోగ్య విద్య భోధించినట్లు తెలియజేశారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పధకము, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, అభా కార్డుల ప్రయోజనాలను వివరించి నమోదు చేశామన్నారు. మానసిక ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, యోగ మరియు ధ్యానం యెక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనుంజయ నాయుడు, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్, శ్రీధర్, నజీర్, మురళి, పంచాయతీ కార్యదర్శి నాగరాజ, ఆరోగ్య సిబ్బంది శ్రీదేవి, చంద్రయ్య, ప్రమీల, పురుషోత్తం, సుశీల, యశోదమ్మ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ కాలనీలో "స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్"

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**




కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీలో శనివారం జరిగిన "స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛదివస్" కార్యక్రమంలో టీడీపీ నేతలు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడి మౌలిక బాధ్యత అని, "స్వచ్ఛత లేకుండా ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యం కాదు" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, తమ ఇళ్ల నుంచి వీధుల దాకా పరిశుభ్రతను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంతో పాటు పచ్చదనం పెంపొందించుకోవడం కూడా సమాజం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ నబి, వార్డు పార్టీ అధ్యక్షులు అల్లా బగష్, బూత్ ఇంచార్జ్ గని, షానాజ్, నాగభూషణం నాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
కుప్పంఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యు యేషన్ డే-2025 కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, అనంతపురం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. తనప్రసంగంలో ఆయన విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని,తల్లిదండ్రులు,విద్యాసంస్థ, విశ్వవిద్యాలయం పట్ల కృతజ్ఞత చూపాలని, తమ జ్ఞానాన్ని సమాజాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ఇంజినీరింగ్ పట్టాపొందడం ఒక ఆరంభం మాత్రమే, కృషి, క్రమశిక్షణ, సృజనాత్మకతతో జీవన ప్రయాణం కొనసాగించా లని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ఆరంభంగా ఫౌండర్, చైర్మన్ డా.బి.సి.నాగరాజ్ డిక్లరే షన్ ఇచ్చి సెషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకలో డా. ఎన్. సునిల్ రాజ్(వైస్ చైర్మన్)ఎన్.సాగర్ రాజ్ (సెక్రటరీ) ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.సుధాకర్ బాబు,వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్. బాస్కరన్, ఆర్‌డి డైరెక్టర్ హెూడ్-ఈసీఈ డా. జి. ఎన్.కొడండరామయ్య తదితరులు పాల్గొ న్నారు. శ్రీ.సి.వి. రామన్ ఇండోర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

## సాధిద్దాం స్వర్ణకుప్పం - స్వచ్ఛకుప్పం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని అన్న క్యాంటీన్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు స్వచ్ఛ కుప్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అలాగే ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఆయన ఆదేశాల మేరకు పని చేస్తూ బాబు కలలు కంటున్న స్వర్ణ కుప్పం సాధించడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కిరణ్, మున్సిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
కుప్పం మండలం రాగిమానుమిట్ట గ్రామంలో పారిశుద్ధ్యంపై స్థానిక సర్పంచ్ రామచంద్ర ప్రత్యేక దృష్టి సారించారు. రాగిమానుమిట్ట గ్రామంలోనీ ఈద్గాలో పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో పాటు అపరిశుభ్రంగా ఉంది. స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేస్తుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రిజ్వాన్, అక్మల్ , అబ్దుల్ గఫార్, షాయదుల్ల, మహబూబ్ షరీఫ్, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కుప్పం మున్సిపల్ అధ్యక్షుడిగా వెంకటేశ




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
టీడీపీ కుప్పం మున్సిపల్ అధ్యక్షుడిగా వెంకటేశ్ నియమితులయ్యారు. ఇటీవల మున్సిపల్ అధ్యక్ష పదవులకు సంబంధించి ఆ పార్టీ ఐవీఆర్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించింది. ఈ నేపథ్యంలో వెంకటేశ్కు అధ్యక్ష పదవి కట్టబెట్టింది. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వెంకటేశ్‌కు మైనార్టీ నేతలు సర్దార్, అన్సర్, ఉమర్, జాలు, ఖాసిం లు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

## సంవత్సరాల సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్యేకు వాహనదారులు కృతజ్ఞతలు

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**





ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి చొరవ చూపడంతో వాహనదారులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. రేణిగుంట పట్టణంలోని బస్టాండ్ రహదారి మధ్యలో సంవత్సరాలుగా నిలిచి ఉన్న కరెంటు స్తంభం వాహనదారులకు పెద్ద తలనొప్పిగా మారింది.రోజూ వందలాది వాహనాలు ఈ రోడ్డుపై ప్రయాణిస్తుండగా, స్తంభం కారణంగా రాకపోకలు అడ్డంకులకు గురయ్యాయి. తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటమే కాకుండా, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగాఉండేది. ఈ సమస్యపై స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం దొరకలేదు. వాహన ప్రమాదాల భయం స్థానిక ప్రజల ఆందోళనగా మారింది. ప్రజల సమస్యను గమనించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, వెంటనే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేణిగుంట తెలుగుదేశం నాయకులు, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నారెడ్డి సీఐ జయచంద్ర, ఈవో మాధవి, ఎలక్ట్రికల్ ఏఈ పుణ్యకోటి స్సం బంధితశాఖ స్పందించి, స్తంభాన్ని తొలగించి, కొత్తప్రదేశంలో ఏర్పాటు చేశారు. ఈ చర్యతో రహదారిపై రాకపోకలు సాఫీగా సాగుతుండగా, వాహనదారులు, స్థానికులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ భాషా మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం కోసం ఎల్లప్పుడూ సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే పరిష్కారం చూపించడానికి ఎమ్మెల్యే ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సీఐ జయచంద్ర, ఈవో మాధవి, ఏ ఈ పుణ్యకోటి, తెలుగుదేశం నాయకులు కన్నా రెడ్డి, రవి, నవాబ్, జయ తదితరులు పాల్గొన్నారు.

## టాటా వైద్య సేవలపై శిక్షణా కార్యక్రమము

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 20:**





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు కుప్పం నియోజక వర్గములో టాటా వైద్య సేవలకు సంభంధించి శనివారం ఉదయం 10.00 గం,లకు మండల ములోని స్వయం సహాయక సభ్యులకు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరములో అవగాహన కార్యక్రమము నిర్వహించడ మైనది. ఈ సంధర్భముగా ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గములో ఈ టాటా హెల్త్ కేర్ వైద్య సేవలను ప్రజలకు అందించుటకు ప్రభుత్వ సమన్వ యముతో టాటా కంపెనీ ముందుకు రావడం మంచి పరిణామమని, ఈ టాటావైద్య సేవల ద్వారా పేద ప్రజల ఆరోగ్యస్థితిలను ఎప్పటికప్పుడూ కమాండ్ కంట్రోల్ ద్వారా తెలుసుకుని వారికి సలహాలు, వైద్యం అందించి అందరిని ఆరోగ్యవంతులు చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశమని ఎంపీడీవో తెలిపారు. ఈ వైద్య సేవలకుగాను ఇప్పటి వరకు 4540 మందికి వారి మొబైల్ నెంబర్లను సేకరించి వారికి ఒక గుర్తింపు నెంబరు ఇవ్వడం జరిగిందని ఇంకనూ మిగిలిన సుమారు 7000 మంది వారి సరైన మొబైల్ నెంబర్లను సచివాలయ సిబ్బందికి అందించి టాటా వైద్య సేవల గుర్తింపు నెంబరును పొంది, వైద్య సేవలను పొందాలని ఎంపీడీవో కోరారు. ఈ వైద్య సేవలకు సంభంధించి ఒక మొబైల్ ఆప్ ను రూపందించబడినదని ఈ ఆప్ పనితీరుపై స్వయం సహాయక సభ్యులకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు, డిఆర్‌డిఏ ఎంపీడీవో టాటా వైద్య సిబ్బంది, ఏపిఎం శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు శాంతీపురం మండలము నందు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించడమైనది. కెనమాకులపల్లె గ్రామంలో జరిగిన మొక్కల నాటే కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం మండలము నందు స్వచ్ఛఆంధ్ర – స్వర్ణఆంధ్ర కార్యక్రమము నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను, అధికారులను భాగసౌమ్యం చేసి పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని, అలాగే గ్రామలలో పచ్చధనం పెంపొందించుటకు చెట్లను నాటి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించు టకు తగిన చర్యలు తీసుకున్నామని, అలాగే ప్రభుత్వకార్యాలయములలో, వీధులలో, బస్టాండులలో పరిశుభ్రతను పాటించి, మండలము పరిశుభ్రంగా వుండేందుకు తగిన చర్యలు తీసుకున్నామని ఎంపీడీవో తెలిపారు.

## వెదురుకుప్పం ఎస్టీ కాలనీని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

### టిడిపి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
యానాదిలా సమగ్ర అభివృద్ధి పథకం కింద వెదురుకుప్పం ఎస్టీ కాలనినీ ఎంపిక చేసిన ఎమ్మెల్యే థామస్‌కి అభినందనలు తెలియజేసిన ఎస్టీకాలనీ వాసులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ చొరవతో వెదురుకుప్పం ఎస్టీ కాలనీ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వెదురుకుప్పం టిడిపి ఇన్చార్జి మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి అన్నారు. ఎమ్మెల్యే థామస్ 95 లక్షల బీటి రోడ్‌ను, తంగేళ్లమిట్ట నుంచి ఎస్టీ కాలనీ లింకు రోడ్డు వరకు 85 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఎస్టీ కాలనీలో 25 కుటుంబా లకు రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. సిమెంట్ రోడ్లు, మురికి కాలవలు, నీటి పైపులైను, ఇంటింటికి కొలాయి అన్ని అభివృద్ధి పనులు ఎంజాయ్ మెంట్‌లో ఉన్నటు వంటి భూములకు పట్టాలు, ఇంటి పట్టలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ చొరవతో చేస్తామని మోహన్ మురళి తెలిపారు. త్వరలోనే గ్రామానికి ఎమ్మెల్యే థామస్ చేతుల మీదుగా రోడ్డు భూమిపూజ, చెక్కులు పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మోహన్ మురళిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో నాగమణి, వెలుగు ఏపిఎం పరుశురామిరెడ్డి, వెలుగు సిసి బ్రహ్మపుత్ర, పంచాయతీ కార్యదర్శి కోదండరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్త్ యాంటీ కరప్షన్ మహిళకు ఆర్థిక సహాయం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
శ్రీకాళహస్తి పట్టణం పిట్టల వారి వీధికి చెందిన ఒక మహిళ గుండె, కిడ్నీ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని యాంటీ కరప్షన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ లాలు ఎక్త్ యాంటీ కరప్షన్ ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రటరీ కె అబ్దుల్ రహమాన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కె .అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న ఆ మహిళను యాంటీ కరప్షన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్‌లాలు పరామర్శించి ధైర్యం చెబుతూ అవసరమైన మందులు పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, ఎక్త్ యాంటీ కరప్షన్ డిస్ట్రిక్ట్ మీడియా ప్రెసిడెంట్ పాపానాయుడుపేట యాసిన్, మీర్జా సాహెబ్ , అన్వర్ పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# చిక్కడు..దొరకడు.. శ్రీనివాసుడు




**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పోటీ చేసి గెలిచిన ఏకైక అసెంబ్లీ సీటు తిరుపతి. ఆరణి శ్రీనివాసులు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఉమ్మడి జిల్లాలో పోటీ చేసింది ఒకే సీటు అయినా?ఎన్నికల టైంలో? ఆ గెలుపు సౌండ్ మాత్రం రాయలసీమ మొత్తంలో ప్రతిధ్వనించింది. చివరి నిమిషంలో సీటు దక్కినా? 60వేలకు పైగా భారీ మెజారిటీతో ఆరణి విజయం సొంతం చేసుకోవడం గురించి అప్పట్లో బాగా మాట్లాడుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న శ్రీనివాస్‌కు సీటు ఇవ్వడాన్ని తిరుపతి టిడిపి, జనసేన నేతలు తీవ్రంగా వ్యతిరేకించినా.. పవన్ కళ్యాణ్ మాత్రం ఆయనవైపే మొగ్గారు. సరే? పెద్దోళ్ళు నిర్ణయం తీసుకున్నారు, ఇక చేసేదేముందనుకుంటూ? అంతా కలిసి పని చేయడంతో భారీ మెజార్టీ సాధ్యమైందన్నది స్థానికంగా ఉన్న అభిప్రాయం. ఇక గెలిచాక? చాలామంది ఎమ్మెల్యేల్లాగే? ఆరణి కుటుంబ సభ్యులు కూడా సీన్‌లోకి ఎంటరైపోయారు. ఆగడాలు శృతిమించుతున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో?. డైరెక్ట్‌గా పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యేకి క్లాస్ పీకినట్టు చెప్పుకున్నారు. అది నిజమేనా అన్నట్టు కొన్నాళ్ళుగా?. ఆరోపణల పరంపర తగ్గిపోయింది. ఆరణి కూడా తిరుపతి నగర అభివృద్ధి మీదే దృష్టి పెట్టారన్న మాటలు వినిపిస్తున్నాయి. అంతవరకు బాగానే ఉందని అనుకుంటున్నా?. ఈ మధ్యకాలంలో మాత్రం ఆయన వ్యవహారం గురించి కూటమి నేతల్లో కొత్త చర్చ జరుగుతోందట. ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనలు, సమస్యల పరిష్కారం అంటూ తిరుగుతున్నారు తప్ప? రాజకీయంగా ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని, అది వైసీపీకి అలుసుగా మారుతోందని మాట్లాడుకుంటున్నట్టు తెలిసిందఎమ్మెల్యేకి ఇప్పటికీ సొంత పార్టీలోని కొందరితో పాటు? టీడీపీ నాయకులతో కూడా గ్యాప్ ఉన్నట్టు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయినాసరే? ఆ గ్యాప్‌ని తగ్గించుకునేందుకు ఆరణి వైపు నుంచి చొరవలేదని కూటమి నాయకులు అసహనంగా ఉన్నారట. పైగా? నియోజకవర్గంలో మారుతున్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆయన మౌనం ఎందుకంటూ కూటమి కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నట్టు తెలుస్తోంది. ఓవైపు తిరుపతి వైసీపీ లీడర్స్ చెలరేగుతున్నా? ఇక్కడ ఆరణి శ్రీనివాస్ వైపు నుంచి మాత్రం నో రియాక్షన్ అంటూ స్థానిక నాయకులు కొందరు జనసేన అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ముఖ్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను, టీడీపీని టార్గెట్ చేసుకుంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ఆశించిన స్థాయిలో కాదు కదా? అసలు ఎదుర్కొనే కనీస ప్రయత్నం కూడా ఎమ్మెల్యే వైపు నుంచి జరగడం లేదని రగిలిపోతున్నారట జనసైనికులు. భూమన కరుణాకర్ రెడ్డి గోశాల సహా?. తిరుమల టార్గెట్‌గా పలు వివాదాలను తెరపై తెస్తూ? రోజుకో ప్రెస్ మీట్‌తో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మొత్తం ప్రభుత్వాన్నే ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుంటే? స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ? ఆరణి శ్రీనివాస్ ఎందుకు కౌంటర్ చేయలేకపోతున్నారని సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్ లో ఆడేసుకుంటున్నారట జనసేన కార్యకర్తలు. నగర అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే తిరగడం వందకు వంద శాతం కరెక్టేగానీ?అదే సమయంలో ప్రత్యర్థులు ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేస్తుంటే? చూస్తూ ఊరుకోవడం కూడా కరెక్ట్‌కాదు కదా అన్న మాటలు వినిపిస్తున్నాయి కూటమి నాయకుల నుంచి. తాజాగా భూమన ఓ విగ్రహ వివాదాన్ని తెరపైకి తెచ్చి సనాతన ధర్మ యోధుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు? అదే స్థాయిలో ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును టార్గెట్ చేశారాయన. అది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్..ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందనిఖండించాల్సిన ఎమ్మెల్యే.. ఆ బాధ్యత ఎందుకు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారట జనసైనికులు. స్థానిక టిడిపి నేతలు కొందరు భూమన తీరును ఖండించారు తప్ప ఎమ్మెల్యే మాత్రం? నాకేం తెలియదు అన్నట్టు ఉండటంపై జనసేన పెద్దలు కూడా అసహనంగా ఉన్నట్టు తెలుస్తోంది. రాయలసీమలో గెలిచిన ఏకైక బలిజ సామాజి వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఆరణి. ఆయన రికార్డ్ మెజార్టీతో గెలిచినప్పుడు వినిపించిన సౌండ్ ఇప్పుడేమైందంటూ? సెటైర్స్ వేస్తున్నారు కూటమి నాయకులు. తాను తిరుమలకు కూడా ఎమ్మెల్యేని అన్న సంగతిని ఆయన మర్చిపోయారా? లేక వైసీపీలో ఉన్నప్పటి పాత పరిచయాలు గుర్తుకువచ్చి ఇప్పుడు నోరు పెగలడం లేదా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు తిరుపతి జనసైనికులు. ఇదే సమయంలో మరో వాదనా వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పనీపాటా లేకుండా రోజుకొక ప్రెస్ మీట్ పెట్టి తిరుమల కొండ లక్ష్యంగా ఏదో ఒక అసత్య ప్రచారం చేస్తుంటారని, ఆయన చేసే టైంపాస్ పాలిటిక్స్‌కు ప్రతిరోజు నేను రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదన్న అభిప్రాయంతో ఆరణి ఉన్నారంటూ వెనకేసుకొస్తున్నారు ఆయన సన్నిహితులు. కానీ? ప్రతిదానికీ రియాక్ట్ అవకున్నా? తీవ్ర స్థాయి ఆరోపణలు వచ్చి, పార్టీకి, ప్రభుత్వానికి పెద్ద డ్యామేజ్ జరుగుతున్నప్పుడు, మత పరంగా సున్నితమైన వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకోకుంటే? ఇక ఎమ్మెల్యే ఉండి కూడా ఏం లాభం అన్నది తిరుపతి కూటమి నేతల క్వశ్చన్.

## ఇక ప్రజాక్షేత్రంలోనే వైసీపీ...

# కుండబద్దలు కొట్టిన జగన్



**విజయవాడ :** ఏపీ రాజకీయాల్లో ఎట్టకేలకు ఫుల్ క్లారిటీ వచ్చింది. శాసనసభ సమావేశాలకు హాజరు విషయంలో జగన్మోహన్ రెడ్డి పూర్తి సంకేతాలు ఇచ్చేశారు. సభకు వచ్చేది లేదని తేల్చేశారు. ఇక ప్రజల మధ్య తేల్చుకుంటామని గట్టిగానే చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ అసెంబ్లీకి రామని తేల్చి చెప్పిన జగన్.. అన్నంత పని చేశారు. తాను గైర్ హాజరు కావడమే కాకుండా.. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఎవరు హాజరుకాకుండా కట్టడి చేయగలిగారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని విభేదించి కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారు అంటూ జరిగిన ప్రచారం చివరకు ఉత్తదేనని తేలిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండుసార్లు మాత్రమే సభకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో, గవర్నర్ ప్రసంగ సమయాల్లో మాత్రమే రెండుసార్లు సభకు వచ్చారు. అప్పటినుంచి గైర్హాజరవుతూ వచ్చారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామని తేల్చి చెప్పారు. అయితే అది తాము ఇచ్చేది కాదని.. సభకు వస్తే తగిన సమయం కేటాయిస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. కానీ ఇవేవీ ఫలించలేదు. ఈరోజు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు జగన్తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు రాలేదు.భారీ ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని వైసీపీ క్యాడర్ జగన్ పిలుపునిచ్చారు. పేదలకొరకు అవసరమైతే దీనిపై న్యాయపోరాటాలు చేస్తాం, వారికి అండగా నిలబడతాం. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్ధమవుతామన్నారు. ఈ మేరకు ట్విట్టర్ లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది పేదలపై కత్తికట్టడానికా? వారి సొంతింటి కలలను నాశనం చేయడానికా? మీది పేదలకు ఏదైనా ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి అందుతున్నవాటిని తీసివేసే రద్దుల ప్రభుత్వం అని, మీరు పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపణ అయ్యింది. పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిమరీ ఇచ్చిన ఇళ్లస్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? అక్కచెల్లెమ్మల ఉసురు పోసుకుంటారా? తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీ హయాంలో ఇళ్ల పట్టాలూ ఇవ్వక, ఇళ్లూ కట్టించక పేదలు ఎంతోమంది నిరాశ్రయులుగా మిగిలిపోయారని ఆరోపించారు. కాని మేము వారి సొంతింటి కలను నిజం చేసేలా "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం కింద 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు. ఇందులో కొనుగోలుకే రూ.11,871 కోట్లు ఖర్చుచేశాం. మా ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల విలువ మార్కెట్ రేట్లతో చూస్తే రూ.1.5లక్షల కోట్లపైమాటేనని చెప్పుకొచ్చారు. టిపట్టావిలువే ఒక్కోచోట రూ. 2.5 లక్షల నుంచి రూ.10లక్షలు – రూ.15లక్షల వరకూ ఉంది. ఇళ్లపట్టాలకోసం, ఇళ్లకోసం ధర్నాలు, ఆందోళనలు మా ఐదేళ్లకాలంలో కనిపించకపోవడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం. మా హయాంలో మేం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని శాంక్షన్ చేయించి, మొదలుపెట్టడం ద్వారా ఏకంగా 17,005 కాలనీలు ఏర్పడ్డాయి. కోవిడ్‌లాంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ అనతి కాలంలోనే ఇందులో 9 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేశాం. అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించాం. చంద్రబాబుగారూ మీ జీవితంలో ఎప్పుడైనా ఇలా చేయగలిగారా? అలా చేయకపోగా ఇప్పుడు మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపేశారు? ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదంటారా అని ప్రశ్నించారు. మా హయాంలో లబ్ధిదారులకు సిమెంటు, స్టీలు, వంటి నిర్మాణానికి అవసరమైన దాదాపు 12 రకాల సామాన్లు తక్కువ ధరకే అందించాం. ఈ రూపంలో ప్రతి లబ్ధిదారునికి రూ.40వేలు మేలు జరగడమే కాకుండా, దీంతోపాటు 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందించి మరో రూ.15వేలు సహాయం చేశాం. మరో రూ.35వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చి, ఆ వడ్డీ డబ్బును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడం ద్వారా ఇంటి నిర్మాణానికి అండగా నిలబడ్డాం. ఈ రకంగా ప్రతి ఇంటికీ కేంద్రం ఇచ్చే రూ.1.8లక్షలు కాక, మొత్తంగా రూ.2.7లక్షల లబ్ధి చేకూర్చడమే కాకుండా, మౌలిక సదుపాయాల కొరకు మరో రూ.1లక్ష కూడా ఖర్చు చేసుకుంటూ పోయామన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కొరకు, మురికికూపాలుగా ఉండకూడదని, నీరు, కరెంటు, డ్రైనేజీ, ఇంకుడుగుంతలు, రోడ్లు తదితర సదుపాయాలకోసం దాదాపుగా రూ.3,555 కోట్లు మా హయాంలో ఖర్చుచేశాం. ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ద్వారా మొత్తంగా మేం చేసిన ఖర్చు దాదాపుగా రూ.35,300 కోట్లు. ఈ 16-17 నెలల కాలంలో మీరెంత ఖర్చుచేశారని ప్రశ్నించారు. మా హయాంలో "పేదలకు ఇళ్లు" కార్యక్రమం ముందుకు వెళ్లకూడదని మీరు చేయని పన్నాగంలేదు. మీ పార్టీ నాయకుల ద్వారా మీరు కోర్టులో కేసులు వేయించారు. అమరావతిలో 50వేల పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇస్తే, సామాజిక అసమతుల్యత వస్తుందని కోర్టుల్లో వాదించి స్టేలు తేవడమే కాకుండా, అధికారంలోకి రాగానే కర్కశంగా వ్యవహరించి ఇచ్చిన ఆ పట్టాలను రద్దుచేసి విజయవాడ, గుంటూరు నగరాల్లోని పేదలకు తీరని ద్రోహం చేశారు. మరి మీరు చేసింది ద్రోహం కాదా? పేద కుటుంబాలమీద మీరు కక్ష తీర్చుకోవడం లేదా? ఇది చాలదు అన్నట్టు, ఇక మిగిలిన పట్టాల్లో ఎక్కడైతే ఇంకా ఇళ్లు మీరు బాధ్యతగా శాంక్షన్ చేయించి, కట్టించాల్సింది పోయి, అక్కడ ఇంకా ఇళ్లు కట్టలేదు కాబట్టి, వాటిని, రిజిస్టర్ అయిన ఆ పట్టాలను, మీకు హక్కులేకపోయినా వెనక్కి తీసుకుని, మీ స్కాముల కొరకు, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు కడతాం అంటూ ప్రకటనలు ఇవ్వడం మంచిది కాదన్నారు. ఈ 16-17 నెలల కాలంలో పేదలకు ఇళ్ల విషయంలో మీ పనితీరు చూస్తే సున్నా. మీరు అధికారంలోకి వస్తే మాకు మించి ఇస్తామన్నారు. కాని, ఇప్పటివరకూ ఒక్క ఎకరం గుర్తించలేదు, ఒక్క ఎకరం కొనలేదు. ఏ ఒక్కరికీ పట్టాకూడా ఇవ్వలేదు. ఎవ్వరికీ ఇల్లుకూడా ఇవ్వలేదు. పైగా ఇప్పుడు ఇచ్చినవాటిని లాక్కునే దిక్కుమాలిన పనులు చేస్తున్నారు. ఇంత చెత్తగా పరిపాలిస్తూ మరోవైపు పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలను లాక్కుంటున్నారు. దీన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. పేదలకొరకు అవసరమైతే దీనిపై న్యాయపోరాటాలు చేస్తాం, వారికి అండగా నిలబడతాం. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్ధం కావాల్సిందిగా కేడర్‌కు కూడా పిలుపునిచ్చారు.

## చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక మాచర్ల ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. 'స్వర్ణాంధ్ర%–%స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ 'ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రైతులకు ఇబ్బందులు రానీయం

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు

-మొదటిపేజీ తరువాయి

మొక్కలు పాటించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి పార్థసారధి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయి. వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. ప్రజలంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం అన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రం పాటిస్తే వ్యాధులు దరిచేరవన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి. వినూత్న తహసీల్దార్ భద్రు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

పర్యాటక పాలసీ 2024%–%29, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హోదా, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రాంతమని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నామన్నారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకి భరోసా ఇచ్చే బాధ్యత తమది అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఏపీలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా హిల్టన్, తమరా లెజర్, ది పోస్ట్కార్డ్ హోటల్, రాడిసన్, సీషెల్ హోటల్స్ అండ్ రిసార్ట్స్, మారియట్ ఇంటర్నేషనల్, అట్మాస్పియర్ కోర్, స్టెర్లింగ్ హాస్పిటాలిటీ, క్లార్క్స్ ఎక్సోటికా, వైస్రాయ్, వండర్లా అమ్యూజ్మెంట్ పార్కులు, జీఆర్టీ హోటల్స్, పాపీ హోటల్స్, ప్రమోద్ గ్రూప్, రామాడా వంటి 40 మంది ప్రముఖ హోటల్ %–% హాస్పిటాలిటీ, రిసార్ట్స్, అమ్యూజ్మెంట్ పార్కుల ప్రతినిధులను ఆహ్వానించారు. అంతేగాక నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు.

## డీఎస్సీ విజేతలకు సన్మానం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**

కుప్పంపట్టణంలోని హాకింగ్స్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.శబరినాథ్,ఎ.మోహన్ కుమార్‌లు డీఎస్సీలో విజేతలుగా నిలిచారు. వీరిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ హఫీజ్ మాట్లాడుతూ లక్ష్యాలు అందరికీ ఉంటా యని కానీ కొందరు మాత్రమే ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధి స్తారని తెలిపారు.నిత్యం శ్రమిస్తూ, సాధన చేసే వ్యక్తులుఎక్కడైనా రాణిస్తారని,ఉన్న సమయాన్ని సద్వినియోగంచేసుకోవడమే ప్రధానకారణమని విద్యార్థులకు హితువు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలని, సేవాదృక్పథంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా విజేతలకు సూచించారు. అన్ని వృత్తుల కల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమని,అంకితభావంతో పని చేసి ఉన్నతస్థానాల ను అధిరోహించాలని ప్రిన్సిపాల్ షబ్బీర్ ఆకాంక్షించారు. ఒక ప్రణాళిక ప్రకారం, పట్టుదలతో, చక్కటి సాధనతో కృషిచేశామని, తాము పేదరికంలో అనుభవించిన గడ్డు పరిస్థితులే తమను విజయం వైపు తీసుకెళ్లిందని, శ్రమకు తగ్గఫలితం లభించిందని విజేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణా సింగ్ చౌహన్, కిండర్ గార్టెన్ కోఆర్డినేటర్ నదియా, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## మన పర్యావరణం మన బాధ్యత కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేటబ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యతఅనే కార్యక్రమంద్వారా నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం అయినందున తొట్టంబేడు మండలం, పొయ్యి పంచాయతీ సచివాలయంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, దినేష్, గంధం శ్రీను, నవీన్, మనీ, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, భాను ప్రకాష్, చంబేటి జానీ, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు పూర్వ విద్యార్థుల సన్మానం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
శ్రీకాళహస్తి తొట్టంబేడుమండలం దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంను, వరదయ్యపాలెం మండలం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీతలతాకు 1987-88 పదవ తరగతి పూర్వ విద్యార్థులు జడ్. పి.బాలురు ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో తమ పదవ తరగతి పూర్వ విద్యార్థి మిత్రులు సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యతతో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎం.డి శివ, విజయ్ కుమార్, ప్రదీప్, హరీష్, నాగ శేషు, రాజశేఖర్, బాల, ప్రసాద్ స్వామి, మధు, యాసిన్, శ్రీవత్సవ్ శ్రీధర్ వెంకటకృష్ణ ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట అర్బన్ సీఐ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
రేణిగుంట పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. జయ చంద్ర రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని ఆటో, సుమోస్టాండ్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రాబోయే తిరుమల బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు రానున్నందున వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. అలాగే, అధిక చార్జీలు వసూలు చేయరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్రికులకు ఇబ్బందులు కలిగించరాదని డ్రైవర్లకు స్పష్టం చేశారు.

## రేణిగుంట గ్రామ పంచాయతీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20 :**
రేణిగుంట గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నాగేశం అధ్యక్షతన,ఎంపీడీఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో "గ్రీన్ ఏపీ మొక్కలునాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం"అనే నినాదంతో ర్యాలీ,మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలతో పాటు డిప్యూటీ ఎంపీడీఓ ప్రభు రావ్, పంచాయతీ ఈఓ మాధవి, ఏంఈఓ, వెలుగు ఏపీఎం,సీసీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**



వెదురుకుప్పం ఎస్టి కాలనీలో శనివారం జరిగిన"స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి ఇంన్చార్జి మోహన్ మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడి మౌలిక బాధ్యత అని,"స్వచ్ఛత లేకుండా ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యం కాదు" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని,తమ ఇళ్లనుంచి వీధుల దాకా పరిశుభ్రతను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇన్చార్జి ఎంపీ డీవో నాగమణి, ఏపీఎం పరుశురాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోదండ రెడ్డి, వెలుగు సిసి బ్రహ్మపుత్ర పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి ర్యాలీగా వెళ్లి గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో గ్రామ స్తులు చూపిన ఉత్సాహాన్ని మోహన్ మురళి అభినందించారు. పరిశుభ్రమైన వాతావరణంతో పాటు పచ్చదనం పెంపొందించుకోవడం కూడా సమాజం బాధ్యత అని ఆయ న పేర్కొన్నారు.

## కోకో విజేతగా పుధిపట్ల పాఠశాల విద్యార్థులు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
కోకోవిజేతగా పుదీపట్లపాఠశాల విద్యార్థులు నిలచారు మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కోకో పోటీలు జరిగాయి. హోరాహోరి పోటీల లో భాగంగా పులిపట్ల ప్రథమ స్థానం మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారు. అండర్ 14 విభాగంలో కోకో పోటీలు నిర్వహించారు, దీంతో ఇరువురి పాఠశాలల్లోనూ విద్యార్థులను అభినందించారు. కోకోలో మెలకువలు పాటించి విజయాన్ని సాధించి పెట్టిన విద్యార్థులను ఉపాధ్యాయులు స్థానికులు అభినందించారు. మేకల చిన్నేపల్లి పాఠశాల లో పంది ళ్ళపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు వినయ్ కోకోలో ప్రతిభ కనబరిచినందుకు అతన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు చెందిన పీఈటీలు ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ్ మా కార్యక్రమాలు




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ మా కార్యక్రమాలు నిర్వహించారు. చింతమాకులపల్లి పిఎల్ కొత్తూరులో ఐసిడిఎస్ ఏసీడీపీఓ సుజాత, సూపర్వైజర్ సులోచన, ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఏ కొత్తకోటలో సూపర్వైజర్ రాధా, ఆధ్వర్యంలో పోషక విలువలను గురించి గర్భవతులు బాలింతలకు వివరించారు అదేవిధంగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు మహిళలు పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మండల నాయకులు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరుమండల నాయకులు శనివారం సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ సాకేవూరు గ్రామానికి చెందిన రామూర్తి నాయుడుకు పట్టణంలోనిరాధా బంగ్లాలో గల వారి స్వగృహంలో ఇటీవల కాలంలో భారీదొంగతనం జరిగింది. దీంతో పట్టణంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్థానిక పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో పాటు ఎమ్మెల్యేకు తన గోడును విన్నవించుకున్నాడు. దీంతో దొంగతనం కేసులను చాలెంజింగ్‌గా తీసుకొని వెంటనే పరిష్కరించాలని పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించడంతో పాటు బాధితునికి న్యాయం జరిగేలా చూస్తామని అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఇలా ఉండగా ఐదు రోజులు ముందు దొంగతనానికి పాల్పడిన నిందితున్ని పోలీసుల అరెస్టుచేసి సారీ సొత్తును రికవరీ చేశారు. దీంతో బాధితుడు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, చూపించిన చొరవను అభినందిస్తూ మండల నాయకులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, స్వతంత్ర బాబు తదితరులున్నారు.

## రెస్కో సహకారంతో హెచ్‌విడిఎస్ ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ , సెప్టెంబర్ 20:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం చిన్నారి దొడ్డి గ్రామంలో కుప్పం రెస్కో వారి సహకారంతో హెచ్‌విడిఎస్ ట్రాన్స్ ఫార్మర్‌ను శనివారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు బసవరాజు, శరవన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పివి నాగరాజు, స్థానిక టిడిపి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, నేతల రఘుపతి, జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శివాలయంలో 22వ తేదీ నుంచి నవరాత్రి ఉత్సవాలు

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
పులిచెర్ల మండలం. కల్లూరు శ్రీప్రసన్న గౌరీ దేవి సమేత శ్రీచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ సోమవారం నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు రామచందర్రావు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల ఆశీస్సులతో భక్తులందరూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదములు పొంది. అమ్మవారి కృపాకటాక్షములతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని ఆలయ ప్రధాన అర్చకులు రామచందర్రావు అన్నారు.

## పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు, క్రీడా దుస్తులు వితరణ



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దొడ్డిపల్లిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలైన ఉమ తమ సొంత ఖర్చుతో విద్యార్థులకు గుర్తిం పు పత్రాలనుతయారు చేయించి ఉచితంగా అందజేశారు. అలాగే పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయులైన భూదేవి, యువరాజు విద్యార్థులకు కబడ్డీఆటకు సంబంధించిన క్రీడాదుస్తులను తమ సొంతఖర్చుతో సిద్ధం చేసి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు గుర్తింపుకార్డులను, క్రీడాదుస్తులను అందజేసిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ. ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన గంగమ్మ గుడి విద్యార్థులు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
మండలంలోని గంగమ్మగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కే. హేమంత్,విష్ణు (పదవ తరగతి) యోగా నందం (9వ తరగతి) విద్యార్థులు సెపక్ తక్రా క్రీడలో సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.కళావతి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21 నుండి 22 వరకు అనంతపురం జిల్లా ఉరవకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగే ఎటు వంటి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభచాటి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని విద్యార్థులను ఆకాంక్షించారు. సెపక్ తక్రా క్రీడపై ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వ్యాయామ దర్శకుడు ఎం. లోకనాదంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బాలాజీ, చంద్రశేఖర్, బాబు, పద్మశ్రీ, సరోజమ్మ, జానకి దేవి, సత్య, అరుణకుమారి, ప్రసన్న కుమారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వచ్ఛాంధ్ర డే




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20**
కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు ఎన్ ఎస్ ఎస్ సేవా విభాగ సమన్వయకర్త శ్రీ ఎల్ బి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 వ తేదీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ చేయాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడం మరియు టెర్రస్ గార్డెనింగ్ ను వృధా ఆయిన గాజు సీసాల ద్వారా ప్రముఖ యూట్యూబ్ చానల్ రాజు ప్లానెట్ వరల్డ్ వారి సహకారంతో కళాశాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుకొనుటకు శ్రీకారం చుట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె వి చిదంబరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు డా ఏ చంద్రబాబు, డా కే మాధవి, డా నాగరాజు, డి ఈశ్వరాచారి, యల్లప్ప, శశికుమార్, బాలకృష్ణ, పెరుమాళ్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సేవా విభాగం వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.



## శివాలయంలో మాస శివరాత్రి ప్రదోషకాల పూజలు

**కల్లూరు చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
పులిచెర్ల మండలం. కల్లూరు శ్రీ ప్రసన్నగౌరీదేవి సమేత శ్రీచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రదోషకాల పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి వివిధ సుగందాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు జరి పారు స్వామివారికి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసా దాలు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర రావు భక్తులకు మాస శివరాత్రి ప్రదోషకాల పూజల విశిష్ట గురించి వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి తొలి తిరుమల శనివార పూజలు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 20:**
పులిచెర్ల మండలం దేవళంపేటలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి తొలి తిరుమల శనివార పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమం నిర్వ హించారు. ఉభయ దారులుగా రెడ్డివారి పల్లికి చెందిన మదనమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143